# కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే బండారి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సమస్యలు వివరించి, పుస్తకాన్ని అందజేస్తున్న శివసాయినగర్ కాలనీవాసులు

చర్లపల్లి, డిసెంబర్ 26 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్, శివసాయినగర్‌కు చెందిన సంక్షేమ సంఘం నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి.. కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, నూతన కమిటీ ప్రమాణాస్వీకారోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై దృష్టి సారించామని, పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించిన వెంటనే ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణ పనులను చేపట్టనున్నామని తెలిపారు. శివసాయినగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. అలాగే.. శివసాయినగర్ సంక్షేమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి ప్రమాణాస్వీకారోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపెల్లి పద్మారెడ్డి, బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, కాసుల సురేశ్‌గౌడ్, నారా నర్సింహులు, జూపల్లి అశోక్, సత్యనారాయణరెడ్డి, రమేశ్‌రావు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..



మౌలాలి డివిజన్ తిరుమలనగర్ కాలనీలోని వాటర్ వర్క్స్ రిజర్వాయర్ వద్ద వివరాలు తెలుసు కుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 26 : మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మౌలాలి డివిజన్‌లోని హనుమాన్‌నగర్, తిరుమలనగర్ కాలనీల్లో ఎమ్మెల్యే పాదయాత్రచేసి.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హనుమాన్‌నగర్ కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని.. ఈ సమస్యపై రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌తో మాట్లాడి .. పరిష్కరించడానికి సహకరించాలని కోరానని అన్నారు. ఇప్పటికే రైల్వేకు రూ.34లక్షలు చెల్లించామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామని, నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలనగర్ రిజర్వాయర్ నుంచి సరఫరా అవుతున్న నీటి సరఫరాను మెగురుపరచాలని వాటర్ వర్క్స్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్లు గుంతలు పడటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, ఉస్మాన్, ఉషాశ్రీ, ఆదినారాయణ, సంతోష్ నాయుడు, ఇబ్రహీం, మహేశ్ గౌడ్, సంతోష్ గుప్తా , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం..

రామంతాపూర్, డిసెంబర్ 26 : రామంతాపూర్ ఇందిరా ఇంఫీరియల్ గార్డెన్ సిమ్ లైన్ ఫిట్నెస్ జిమ్ అధినేత కె. జయసింహగౌడ్ సౌత్ ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని ఎక్కడానికి బయలు దేరుతున్న సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారె డ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్నారు. జయసింహ గతంలో టాంజానియాలోని ఎత్తైన పర్వ తం అధిరోహించి రికార్డు సృష్టించారన్నారు. బీఆర్‌ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, గడ్డం రవికుమార్, పాలకూర శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ బీవీ చారి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

- రామంతాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్‌నగర్‌లో ఎల్లమ్మ దేవాలయానికి మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, ముస్తాక్, జహంగీర్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, చాంద్‌పాషా, నరేశ్, పవన్‌కుమార్, సూరం శంకర్,తదితరులు పాల్గొన్నారు.
- ప్రముఖ పారిశ్రామిక వేత్త సంద్రపల్లి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం రవికుమార్, డాక్టర్ బీవీ చారి పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు

కాప్రా, డిసెంబర్ 26 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ శ్రీ వేంకటేశ్వరనగర్‌లోని షిరిడీసాయిబాబా దేవాలయంలో మంగళవారం శ్రీ దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి , స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి లు హాజరై పూజలు నిర్వహించి.. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ నూతన కార్యవర్గం అధ్యక్షుడు నాథం చారి, సెక్రటరీ పీవీజీ రాజారావు, కోశాధికారి వీరభద్రరావు, ప్రస్తుత ట్రస్ట్ అధ్యక్షుడు బేతి సుభాష్‌రెడ్డి, బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, నాథం చారి, తన్నీరు మాలాద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేశ్ గౌడ్, భరత్‌సింగ్, సుబ్బలక్ష్మి, శేఖర్‌రెడ్డి తదితరులు పాలొనారు.

## అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవం..

ఉప్పల్, డిసెంబర్ 26 : నాచారంలోని సావర్కర్‌నగర్ అయ్యప్ప దేవాలయం 16వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీఎస్ మల్లేశ్, ప్రధాన కార్యదర్శి బండా శేఖర్‌రెడ్డి, నేతలు సాయిజెన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, కట్ట బుచ్చన్న, రాజేశ్, శివ, విఠల్, అంజి, మహేశ్, నరసింహ, అర్జున్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగపోచమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

కాప్రా, డిసెంబర్ 26 : హెచ్‌బీకాలనీలోని శ్రీ నాగపోచమ్మ దేవాలయం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సదానందం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌రావు సేవలు చిరస్మరణీయం

చర్లపల్లి, డిసెంబర్ 26 :పద్మభూషన్ డాక్టర్ ఏఎస్ రావు దేశానికి చేసిన సేవలు మరిచిపోలేనివని ఏఎస్‌రావునగర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్‌రావు, రామ్మూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హోమిజేబాబా కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎస్‌రావు కుటుంబ సభ్యులు సుగుణ, శర్మ, చారుణి, మార్కోస్, యశోబార్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు ఈసీఐఎల్ పరిశ్రమను స్థాపించడంతో వేలాది కుటుంబాలు ఉపాధి పొందాయని, లక్షలాది మందికి ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షుడు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానాన్ని నమ్మి దేశ పురోగతికి కృషి చేశారని, ఏఎస్‌రావుపై డాక్యుమెంటరీ ఫిలిం నిర్మాణం చేపట్టామని, ఆయన ఆశయ సాధన కోసం అన్ని వర్గాల వారు కృషి చేయాలని కోరారు. అంతకుముందు ఈసీఐఎల్ పరిశ్రమ, ఏఎస్‌రావునగర్‌లోని ఏఎస్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ కోశాధికారి కృష్ణమూర్తి, డైరెక్టర్లు సంగయ్య, సోమయ్యచారి, చంద్రకుమార్, రాంచందర్, విజయ్‌కుమార్, రాధ, సీపీఎం రాష్ట్ర నాయకులు నర్సింహా రావు, లక్ష్మణ్‌రావు, ఈసీనగర్ కార్యదర్శి లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.



ఇంటర్ డిసిప్లీనరీ కోర్ వైజ్ఞానిక ప్రదర్శన అభ్యాస 2కే 23-24 కార్యక్రమం మంగళవారం నాచారంలోని సుప్రభాత్ మోడల్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ నల్లా నరసింహారెడ్డి బహుతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డా.అజమీరా రాజన్న , అకాడమిక్ డైరెక్టర్స్ సంపత్‌రెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. *– ఉప్పల్, డిసెంబర్ 26*

## కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



బీరప్పగడ్డ కుమ్మరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం చిలుకానగర్ వార్డు కార్యాలయంలో సంఘం సభ్యులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, శ్యామ్, బాలు, సత్యనారాయణ, పాండు, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. *– ఉప్పల్, డిసెంబర్ 26*

## ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

### కాప్రా సర్కిల్ స్పెషలాఫీసర్ జయరాజ్ కెన్నెడీ

కాప్రా, డిసెంబర్ 26: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్(ఫైనాన్స్), కాప్రాసర్కిల్ స్పెషలాఫీసర్ జయరాజ్ కెన్నెడీ అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు వార్డుల్లో నిర్వహించనున్న ప్రజాపాలన వార్డు సభల నిర్వహణపై సంబంధిత అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధీకులతో మంగళవారం కాప్రాసర్కిల్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కాప్రాసర్కిల్ డీసీ ముకుందరెడ్డి మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో డివిజన్‌కు నాలుగు చొప్పున మొత్తం 24 బృందాలను



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ జయరాజ్ కెన్నడీ

ఏర్పాటు చేశామని, ఒక్కో బృందంలో 8 మంది చొప్పున సభ్యులను నియమించినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసే శిబిరాలకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పీఓ శ్రీనివాస్, ఏఎంసీ షానవాజ్, ఏఎంఓహెచ్ వెంకటరమణ, ఈఈ హీరాలాల్, వార్డుకార్యనిర్వాహణ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తాం



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, దొడ్ల బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 26: అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ దొడ్ల బస్తీ, బీజేఆర్ నగర్‌లలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. పిల్లలకు పోషకాహారాలతో ఉన్న భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. గర్భిణులు, బాలింతలకు పోష కాహారాలు అందజేస్తున్నామని, గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మురుగేశ్, రాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ సూపరింటెండెంట్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి

కాప్రా, డిసెంబర్ 26 : నగరంలోని నిమ్స్ దవాఖానలో హాస్పిటల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రోగులబాగోగుల గురించి చర్చించారు. ఎమ్మెల్యే వెంట బైరి నవీన్‌గౌడ్, కొండల్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 26: గౌతంనగర్ డివిజన్, వాణినగర్‌లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలా డింది. మంగళవారం దత్త జయంతిని పురస్కరించుకొని ప్రధాన అర్చకులు సుబ్రమణ్య శర్మ , వేద పండితుల ఆధ్వర్యంలో దత్త జయంతిని నిర్వ హించారు. మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్, తదితరులు దత్త జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మల్కాజిగిరిలోని నలు మూలల నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకన్న, చైర్మన్ నర్సింగరావు, బీఆర్‌ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు అందజేత..

నేరేడ్‌మెట్, డిసెంబర్ 26: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం నుంచి అందజేస్తున్న క్రిస్మస్ కానుకలను కార్పొరేటర్ చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పండుగలను సోదరభావంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కార్పొరేటర్ సూచించారు. ఈకార్యక్రమంలో చర్చి పాస్టర్లు , నాయకులు పాల్గొన్నారు.